ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05-07-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఈ ఉదయం అర్జెంటినా రాజధాని బ్యునోస్ ఎయిర్స్ కు చేరుకున్నారు.
2. కేరళలో రెండు కొత్త నిపా వైరస్ కేసులు నమోదయ్యాయని, తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని కేరళ ప్రభుత్వం పేర్కొంది.
3. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తమ దేశ వైమానిక రక్షణ సామర్థ్యాల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో చర్చించారు.
4. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో భారత్, ఇంగ్లాండ్ ల మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ లో నాలుగో రోజు భారత్ బ్యాటింగ్ కొనసాగిస్తుంది.

----------------------------

## REV DAY – PM – ARGENTINA VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా ట్రినిడాడ్, టొబాగో పర్యటనను విజయవంతంగా ముగించుకుని ఈ ఉదయం అర్జెంటినా రాజధాని బ్యునోస్ ఎయిర్స్ కు చేరుకున్నారు. అక్కడి భారతీయ సంఘాలు ప్రత్యేక శాస్త్రీయ నృత్యంతో ప్రధానమంత్రికి సాదర స్వాగతం పలికారు. మొదట నరేంద్ర మోదీ అర్జంటీనా స్వాతంత్ర్య సమరయోధుడైన జనరల్ జోష్ డి సాన్ మార్టిన్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. అనతంరం ప్రతినిధి స్థాయి చర్చలు నిర్వహిస్తారు. నగరంలోని ఐకానిక్ క్లబ్ బోకా జూనియర్స్ ఫుట్‌బాల్ స్టేడియంను కూడా ప్రధానమంత్రి సందర్శిస్తారు. ఈ పర్యటన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని సహకారానికి కొత్త మార్గాలను సుగమం చేస్తుందని భావిస్తున్నారు. జేవియర్ మిలే

ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ అర్జెంటీనాను సందర్శిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా రియో డి జనీరోలో జరిగే బ్రిక్స్ సదస్సులో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బ్రెజిల్ వెళ్లారు.

**NSD**

---------------------

**PM GLOBAL SOUTH**

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న సాయంత్రం పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లోని ఐకానిక్ రెడ్ హౌస్‌లో ట్రినిడాడ్ & టొబాగో ప్రధానమంత్రి కమలా పెర్సాద్-బిస్సేసర్‌తో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. అనంతరం మౌలిక సదుపాయాలు ఔషధాలు సహా అనేక రంగాలలో సహకారాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు ఆరు ఒప్పందాలపై సంతకాలు చేశాయి.

ట్రినిడాడ్ & టొబాగో పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇప్పటికీ ప్రాధాన్యత లేదని, గ్లోబల్ సౌత్‌కు సరైన స్థానాన్ని కల్పించడానికి భారత్ తన భాగస్వామ్య దేశాలతో కలిసి పని చేస్తుందని మోదీ అన్నారు.

**S/B- PM GLOBAL SOUTH**

**NSD**

---------------------

**PM PARLIAMENT ADDRESS**

ట్రినిడాడ్ -టొబాగో వంటి గర్వించదగ్గ ప్రజాస్వామ్య దేశానికి ఎన్నికైన ప్రతినిధుల ముందు నిలబడటం తాను గౌరవంగా భావిస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్యం కేవలం రాజకీయ వ్యవస్థ కాదని, భారత్ కు జీవన విధానమని అన్నారు. భారత్, ట్రినిడాడ్ – టొబాగో మధ్య శతాబ్దాలుగా బలమైన సంబంధాలున్నాయని మోదీ ఈ సందర్భంగా అన్నారు.

**BYTE PM DEMOCRACY**

**NSD**

---------------------

**KERALA-NIPAH VIRUS**

కేరళలో రెండు కొత్త నిపా వైరస్ కేసులు నమోదయ్యాయి. కోజికోడ్‌లో 18 ఏళ్ల బాలిక అక్యూట్ ఎన్సెఫాలిటిస్ సిండ్రోమ్‌తో మరణించగా మలప్పురంలో 38 సంవత్సరాల మహిళ చికిత్స పొందుతున్నారు. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలను ఆరోగ్య అధికారులు హై అలర్ట్ ప్రాంతాలుగా ప్రకటించారు. కాంటాక్ట్ ట్రేసింగ్, క్వారంటైన్, ప్రోటోకాల్‌లు, నిఘా కార్యకలాపాలు ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ మాట్లాడుతూ.. నిపా ప్రోటోకాల్‌లను ఇప్పటికే అమలు చేసినట్లు పేర్కొన్నారు. వైరస్ వ్యాప్తిని నియంత్రించడానికి హెల్ప్ లైన్‌లు, జిల్లా స్థాయి కంటైన్‌మెంట్ జోన్ లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------

**AMIT SHAH-PUNE VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న పూణేలో మూడు ముఖ్యమైన కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ (NDA)లో బాజీరావు పేష్వా I గుర్రపు స్వారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జయరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్ సెంటర్ కు ప్రారంభోత్సవం చేశారు. PHRC లైఫ్ స్పేస్ హెల్త్ సిటీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... 2014 నుండి మన దేశంలో వేగంగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయని అన్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉందని, 2047 నాటికి ఇది ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆయన అన్నారు. COVID-19 మహమ్మారి సమయంలో ప్రపంచంలో జరిగిన ఆరోగ్య సంరక్షణలో మన దేశం ప్రధాన సహకారాన్ని అందించిందని హోంమంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేస్తోందని కూడా కేంద్ర హోంమంత్రి తెలిపారు.

**NSD**

---------------------

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------

**TRUMP-ZELENSKY TALKS**

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్ స్కీ తమ దేశ వైమానిక రక్షణ సామర్థ్యాల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో చర్చించారు. ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇరువురు నాయకులు కలిసి పనిచేయడానికి అంగీకరించారని జెలెన్ స్కీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. రక్షణ పరిశ్రమ సామర్థ్యాలు, ఉమ్మడి ఉత్పత్తి అవకాశాల గురించి కూడా వారు చర్చించారు. పరస్పర సేకరణ, పెట్టుబడి, దౌత్య పరిస్థితి, అమెరికా, ఇతర దేశాలతో ఉక్రెయిన్ సహకారం గురించి కూడా చర్చించారు.

**NSD**

----------------------

**KERALA-VP VISIT**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ రేపటి నుండి రెండు రోజుల పాటు కేరళలో పర్యటిస్తారు. సోమవారం త్రిస్సూర్ జిల్లాలోని గురువాయూర్ ఆలయంలో ప్రార్థనలు చేస్తారు. అనంతరం కొచ్చిలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ అడ్వాన్స్ డ్ లీగల్ స్టడీస్ విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషిస్తారు.

**NSD**

----------------------

**DAY- BAHUDA YATRA-PURI**

ఒడిశాలోని పూరిలో జగన్నాథుడు, బలభద్రుడు దేవి సుభద్రల ప్రపంచ ప్రఖ్యాత 'బహుద యాత్ర' ఈరోజు జరుగుతోంది. ఈ యాత్రలో, దేవతలు తమ జన్మస్థలంగా పరిగణించబడే శ్రీ గుండిచా ఆలయంలో ఒక వారం గడిపిన తర్వాత 12వ శతాబ్దపు పుణ్యక్షేత్రమైన శ్రీ జగన్నాథ ఆలయానికి తమ రథాలలో తిరిగి వస్తారు.

**NSD**

---------------------

**IMD WEATHER**

ఛత్తీస్‌గఢ్, కర్ణాటక తీరప్రాంతం, పశ్చిమ బెంగాల్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఈ రోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కూడా ఇలాంటి పరిస్థితులే ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, జమ్మూ, కాశ్మీర్, లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్ ముజఫరాబాద్‌లలో ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని పేర్కొంది. రానున్న ఏడు రోజుల్లో దేశంలోని వాయువ్య, ఈశాన్య, పశ్చిమ, తూర్పు, మధ్య దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------

**GOYAL FTA**

వాణిజ్య ఒప్పందాలను భారత్ తన సొంత నిబంధనల ప్రకారం చర్చిస్తుందని, ఎప్పుడూ ఒక కాలక్రమం ఆధారంగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోదని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో మంత్రి మీడియాతో అమెరికాతో వాణిజ్య ఒప్పందం గురించి మాట్లాడుతూ... పరస్పర ప్రయోజనం ఉన్నప్పుడే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరుగుతుందని అన్నారు. వాణిజ్య ఒప్పందాల వల్ల జాతీయ ప్రయోజనం ఉన్నప్పుడు మాత్రమే ఆ ఒప్పందాలను దేశం అంగీకరిస్తుందని అన్నారు. అమెరికా, యూరప్, న్యూజిలాండ్ సహా వివిధ దేశాలతో ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయని కూడా గోయల్ చెప్పారు.

**BYTE GOYAL**

**NSD**

---------------------

**REV.NT CRICKET-IND-ENG**

బార్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో జరుగుతున్న రెండో టెస్ట్ నాలుగవ రోజు మ్యచ్ ఈ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండోఇన్నింగ్స్ లో ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసి ఇంగ్లాండ్‌పై 244 పరుగుల ఆధిక్యంలో ఉంది.

అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 407 పరుగులకు ఆలౌట్ అయింది. జామీ స్మిత్ 184 పరుగులతో నాటౌట్ గా నిలవగా, హ్యారీ బ్రూక్ 158 పరుగులు చేశారు. భారత పేసర్ మహమ్మద్ సిరాజ్ ఆరు వికెట్లు, ఆకాష్ దీప్ నాలుగు వికెట్లు తీసుకున్నారు. భారత్ తొలి ఇన్నింగ్స్ లో 587 పరుగులు చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది.

**NSD**

---------------------

**Gukesh**

క్రొయేషియాలోని జాగ్రెబ్‌లో జరిగిన 2025 గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జరిగిన ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు ర్యాపిడ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 19 ఏళ్ల భారత ఆటగాడు నిన్న జరిగిన ర్యాపిడ్ విభాగంలో చివరి రౌండ్‌లో అమెరికాకు చెందిన వెస్లీసో ను ఓడించి టైటిల్‌ను సాధించారు.

**NSD**

---------------------

**END:**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**Prime Minister**

Earlier, Prime Minister Narendra Modi held wide-ranging talks with his Trinidad & Tobago counterpart Kamla Persad-Bissessar at the iconic Red

House in Port of Spain last evening. Following the talks, the two countries signed six agreements to enhance cooperation in several sectors including infrastructure and pharmaceuticals.

Earlier in the day, Prime Minister Modi addressed the joint session of Parliament of Trinidad & Tobago. Speaking on the occasion, Mr Modi said, the voice of the developing world remains on the margins and India will work with its partners to give the Global South its rightful seat at the high table.

**[S/B- PM GLOBAL SOUTH -25 SECS ]**

**SANT DP-II 05.07.2025**

**FUR. REV DAY- PM-ARGENTINA VISIT**

After concluding his successful visit to Trinidad & Tobago, Prime Minister Narendra Modi reached Argentina's capital Buenos Aires this morning on the third leg of his five-nation tour that aims to reinforce India's engagements with Global South.

**Prime Minister Modi was given a warm welcome from the Indian community upon his arrival in the Argentinian capital with a special classical dance performance.**

Mr Modi will begin his visit by paying respects at the statue of General José de San Martín, Argentina's revered freedom fighter and national hero. After a ceremonial welcome, the Prime Minister will hold delegation-level talks to further strengthen the strategic partnership and open new avenues of cooperation between two countries.

The visit is expected to further strengthen the strategic partnership and open new avenues of cooperation. Key areas include trade and investment, health and pharmaceuticals, defense and security, infrastructure, mining and mineral resources, agriculture and food security, green energy, ICT and digital innovation, disaster management, science and technology, education, and people-to-people linkages.

**The last meeting between Prime Minister Modi and Argentinian President Javier Milei took place in November last year on the sidelines of the G20 Summit in Rio de Janeiro, Brazil. While the Prime Minister visited Argentina in 2018 to attend the G20 Summit, this is the first bilateral visit to the country by an Indian Prime Minister in 57 years - making it a historic occasion.**
In his departure statement before embarking on the five-nation tour, Prime

Minister Modi described Argentina as a key economic partner in Latin America and a close collaborator within the G20 grouping.

Following his visit to Argentina, Prime Minister Modi will travel to Brazil to participate in the BRICS Summit in Rio de Janeiro, before proceeding to Namibia - the final stop on his tour. In the first leg of the five-nation tour, Prime Minister visited Ghana's Accra which was marked a significant milestone in elevation of ties between two countries to a level of comprehensive partnership.<><><>

**MANISH SHIVA ZOLE/PORT OF SPAIN/ 1025HRS**

**SWATI:ABHISHEK MP-I 05.07.2025**

**KERALA-NIPAH VIRUS**

Kerala has reported two new Nipah virus cases, an 18-year-old girl died of acute encephalitis syndrome in Kozhikode and a 38-year-old woman is undergoing treatment in Malappuram.

Following the confirmation, health authorities in Kozhikode, Malappuram, and Palakkad districts are on high alert. Contact tracing, quarantine protocols, and surveillance activities have been intensified.

Meanwhile, State Health Minister Veena George stated that Nipah protocols has already been implemented. Helplines and district-level containment zones are being established to control the spread.Authorities are also investigating any unnatural deaths reported in the last week in these districts. <><><>

**LEMI NAIR/THIRUVANANTHAPURAM/ MAIL 0829 HRS**

**SWATI MP-II 05.07.2025**

**TRUMP-ZELENSKY TALKS**

Ukrainian President Volodymyr Zelensky discussed his country's air defence capabilities during a phone conversation with US President Donald Trump. In a social media post, President Zelensky said, the two leaders agreed to work together to strengthen protecting the skies of Ukraine. He said, they discussed Russian air strikes and air defence options. They also discussed defence industry capabilities and the possibilities of joint production. The conversation also covered mutual procurement and investment, diplomatic situation, and Ukraine's cooperation with the US and other international partners. The call came as Russia escalated its

aerial campaign across Ukraine, including an overnight attack yesterday that struck Kyiv and several other regions. Earlier, the Trump administration had halted part of military aid to Ukraine following a review of US own stockpiles. <><><>

**SANYUKTA/IANS/0804**

**SWATI:ABHISHEK MP-I 05.07.2025**

**KERALA-VP VISIT**

Vice President Jagdeep Dhankhar will be on a two-day visit to Kerala from tomorrow. On Monday, the Vice President will offer prayers at Guruvayoor Temple in Thrissur District. Later in the day, Mr Dhankhar will interact with students and faculty at the National University of Advanced Legal Studies (NUALS), Kochi.

**LEMI NAIR/THIRUVANANTHAPURAM/ MAIL 0740 HRS**

**SWATI MP-I 05.07.2025**

**GOYAL FTA**

Commerce and Industry Minister Piyush Goyal has said that India discusses trade deals on its own terms and never makes a trade deal based on a timeline. Talking to media in New Delhi about the trade deal with the United States, the Minister said that a free trade agreement happens only when there is mutual benefit. He added that the trade deal is only accepted by the country when it is fully matured and in national interest. Mr Goyal also said that negotiations for agreements are underway with different countries including the United States, European and New Zealand.

**(BYTE GOYAL- https://x.com/ANI/status/1941124175516815792)**

**<><>BHANU/0650**

**SWATI** **MP-I**

**05.07.2025**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Chhattisgarh, Coastal Karnataka, Gangetic West Bengal, Gujarat, Rajasthan and Himachal Pradesh today. The Met department predicted similar conditions over Konkan, Goa, Madhya Maharashtra, Madhya Pradesh and Uttarakhand today as well.

Meanwhile, thunderstorm accompanied by lightning and gusty winds is expected over Andaman and Nicobar Islands, Bihar, Gangetic West Bengal, Jharkhand, Odisha, Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan and Muzaffarabad today.

The IMD said, rainfall accompanied by thunderstorms, gusty winds and lightning is expected over Northwest, Northeast, West, East, Central and Southern Peninsular India over the next seven days. Delhi NCR will experience rainfall accompanied by thunderstorm, gusty winds and lightning from today. <><><>

**BHANU/0637**

**SANT** **DP-I**

**05.07.2025**

**DAY- BAHUDA YATRA-PURI**

In Odisha, the world-famous 'Bahuda Yatra' of Lord Jagannath, Lord Balabhadra and Devi Subhadra is being held in the holy city of Puri today. In this Yatra, the deities will return to the 12th-century shrine Sri Jagannath Temple in their chariots after spending a week at Sri Gundicha temple, considered their birthplace. The 'pahandi' or procession of the deities is scheduled to begin at 12 noon after performing a number of rituals.

King of Puri Gajapati Maharaja Divya Singha Deb will perform ceremonial sweeping of the chariots, known as ‘Chhera Pahanra’ between 2.30 to 3.30 this afternoon which will be followed by fitting horses on the three chariots. The chariot pulling will be held at 4 in the afternoon. Thousands of devotees witnessed the deities at the Sri Gundicha temple

last evening during the 'Sandhya darshan' ritual. Stringent security arrangements have been made for the Yatra as three people were killed and several others injured in a stampede near the Sri Gundicha Temple on 29th of last month amid the festivities.

**Gukesh**

Reigning World Champion Gukesh Dommaraju has won the rapid title at the Rapid and Blitz tournament part of the 2025 Grand Chess Tour at Zagreb in Croatia. The 19-year-old Indian player defeated America's Wesley So in the final round to seal the rapid section yesterday.